జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 27 | జనవరి | 2025 ◆ పేజీలు : 12

## డిపిఓ కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల,జనవరి 26,(ప్రజాజ్యోతి)**

76 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ శ అశోక్ కుమార్ ఐపీఎస్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మరియు కార్యాలయ అధికారులకు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ....ఎందరో త్యాగధనుల ఫలితంమే గణతంత్ర దినోత్సవం అని వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి అని వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు.మనకు స్వాతంత్రం వచ్చిన తరువాత సమాజంలో ఏ విలువలకు కట్టుబడి ఉండాలి

మిగతా 2 లో...



## జగిత్యాల జిల్లా అన్ని రంగాల్లో...
# ముందంజ...



- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
- ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి
- అన్ని వర్గాలకు స్వేచ్ఛ సామాజిక న్యాయం సమాన అవకాశాలు
- ప్రభుత్వం రైతాంగ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



# మళ్ళీ పెద్దపులి కదలికలు..

**ఆరా తీస్తున్న అటవీ అధికారులు**
**కలకలం రేపుతున్న పులి అడుగులు**
**భయాందోళనలో ప్రజలు**

**కొడిమ్యాల,జనవరి 26,(ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామంలో పెద్దపులి సంచారం మళ్ళీ కలకలం రేపుతోంది.ఈనెల 23న గుండు బాబు అనే రైతుకు చెందిన ఆవుపై దాడి చేసి కలకలం రేపిన సంగతి తెలిసిందే.అయితే అప్పటినుండి అటవీశాఖ అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పులి కోసం గాలిస్తున్నారు.24న సిసి ఫుటేజ్ విడుదల చేసి పెద్దపులి సంచరిస్తుందని నిర్ధారించారు.ఆరోజు కనిపించిన పెద్దపులి కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఇప్పటివరకు మళ్ళీ కనిపించలేదు.పులి కనిపించడం లేదని అంత ఊపిరి పీల్చుకుంటున్న

మిగతా 2 లో...

# ఆ కట్టుకున్న స్టాల్స్...

**మహిళా సంఘాలకు 65 కోట్ల చెక్కుల పంపిణీ**
**ఫిష్ మొబైల్ వాహనం అందజేత**



2 లో...

# ప్రభుత్వ నాలుగు పథకాలు ప్రారంభం

## ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**ధర్మపురి (జనవరి 26)ప్రజాజ్యోతి:**

ధర్మారం మండలం బంజెరుపల్లి గ్రామంలో ఆదివారం రోజున ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.నాలుగు పథకాలను మండల స్థాయి అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించి,గ్రామంలో అర్హులైన 48 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు,143 మందికి ఇందిరమ్మ ఇళ్లు,320 మందికి రైతు భరోసా,11 మందికి రైతు ఆత్మీయ భరోసాకు సంబంధించి సాంక్షన్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ పెద్దపులి కదలికలు..

(మొదటి పేజీ తరువాయి...)

సమయంలో గ్రామ సమీపంలోని గుట్ట ప్రాంతంలో పొలాల వద్ద గ్రామానికి చెందిన రైతుకు పులి అడుగులు మళ్ళీ కనిపించడంతో భయభ్రాంతులకు లోనై గ్రామానికి చేరుకొని అధికారులకు సమాచారం అందించారు.అధికారులు వెళ్లి అడుగులు పరిశీలించి పులి అడుగులేనని నిర్ధారించడంతో ఒక్కసారిగా గ్రామస్తులు కంగుతిన్నారు.దీంతో అటవీశాఖ అధికారులు మళ్లీ పులిని వెతకడం ప్రారంభించారు.

## డిపిఓ కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన ఎస్పీ అశోక్ కుమార్

(మొదటి పేజీ తరువాయి...)

అనేది రాజ్యాంగంలో రూపొందించబడింది తెలిపారు. స్వేచ్ఛ ,సమానత్వం ,సౌభ్రాతృత్వం అనే విలువలతో మన రాజ్యాంగం రూపొందించబడింది అని ఈ యొక్క రాజ్యాంగానికి కట్టుబడి ప్రతి ఒక్క చట్టం అమలు చేయబడుతుంది అని తెలిపారు. ఈ చట్టాలను అమలు చేసే బాధ్యత అందరికంటే ముందుగా పోలీసు డిపార్ట్మెంట్ పై ఉందని కాబట్టి ఈ యొక్క విలువలను మరొకసారి గుర్తు చేసుకుంటూ ఈ యొక్క విలువలకు కట్టుబడి చట్టాలను అమలు చేస్తామని, జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.

## ఆ కట్టుకున్న స్టాల్స్





*జగిత్యాల బ్యూరో జనవరి 26 ప్రజా జ్యోతి:*

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం 76 వ ,గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా పాలన అధికారి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను, స్వాతంత్య్ర సమరయోధులను, అధికార అనధికారులను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులకు,ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. అలాగే ఫిష్ మొబైల్ 10 లక్షల గల వాహనాన్ని పంపిణీ చేశారు. మరియు అర్హత గల మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 64, కోట్ల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన తిలకించి వివరాలను తెలుసుకున్నారు. 76,వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందంతో గౌరవ వందనం తెలియజేసి. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ,ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే టి. జీవన్ రెడ్డి, జగిత్యాల, శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్, ఆదువల జ్యోతి,ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు, బి ఎస్ లత, గౌతమ్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా అన్ని రంగాల్లో ముందంజ

*జగిత్యాల బ్యూరో జనవరి 26 ప్రజాజ్యోతి:*

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు సకాలంలో అందించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రచించిన భారత రాజ్యాంగం 26 జనవరి 1950 న అమలులోకి వచ్చింది. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన అమరవీరులకు, రాజ్యాంగ వేత్తలకు, ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నాను. మన రాజ్యాంగంలో పొందుపర్చిన సూత్రాలకు, రాజ్యాంగ ఆదర్శాల సాకారానికి తోడ్పడడం పౌరులుగా మన కర్తవ్యం. మన రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాల్లో భారత దేశం వివిధ రంగాల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించింది. మన సాంస్కృతిక వైవిధ్యం బలంగా నాటుకుపోయింది. భిన్నత్వంలో ఏకత్వం మనల్ని ఒక్కటిగా చేస్తుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం అన్నిరంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించింది. తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛా, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడుతూ సంక్షేమంలో తెలంగాణ సరికొత్త ఒరవడికి నాంది పలుకుతోంది. రాష్ట్రంలోని ప్రతీ అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక పాలనలో విద్యుత్, నీటిపారుదల, వ్యవసాయ, పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాధి కల్పన, అభివృద్ధి సంక్షేమంతో పాటు ఐటీ నుంచి అగ్రికల్చర్ వరకు అన్నిరంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తూ అనతికాలంలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పడానికి సంతోషంగా ఉందన్నారు జగిత్యాల జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

### ఇందిరమ్మ ఆత్మీయ భరోసా :-

ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఇవ్వడానికి "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకాన్ని అమలు చేస్తున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన జిల్లాలోని 24 వేల 147 మంది ఉపాధిహామీ కూలీలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద లబ్దిదారులుగా గుర్తించి గ్రామసభల ఆమోదము కోసం పంపడమైనది. గ్రామసభ ఆమోదము పొందిన అనంతరం భూమి లేని ఉపాధి కూలీలకు ఆరు వేల రూపాయల చొప్పున రెండు విడతలుగా చెల్లించడం జరుగుతుంది. జాబితాలో లేని వారి వద్ద నుండి నూతనంగా దరఖాస్తులు తీసుకొని తదుపరి పరిశీలించడం జరుగుతుంది.

### రైతుభరోసా:-

రైతు దేశానికి వెన్నెముక. అన్నం పెట్టె రైతన్నను ఆదుకొనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా సహాయాన్ని ప్రతి సంవత్సరం ఎకరాకు 12,000 రూపాయల చొప్పున అందించనుంది. వ్యవసాయ యోగ్యమైన అన్ని రకాల భూములకు ఈ సహాయాన్ని ఈ నెల 26వ తేదీ నుంచి అందించేదుకు అన్ని చర్యలు చేపడుతున్నాం. జిల్లాలోని దాదాపు 2 లక్షల 27 వేల మంది రైతులకు 208 కోట్ల 93 లక్షలు అందచేయడం జరుగుతుంది. రైతులందరూ ఈ పంట పెట్టుబడి సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

### కొత్త రేషన్ కార్డులు:-

అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రతి ఒక్కరికీ నెలకు ఆరు కిలోల చొప్పున కుటుంబంలోని సభ్యులందరికీ ఉచితంగా బియ్యం అందించడం జరుగుతుంది. జిల్లాలో పౌర సరఫరాల శాఖ ద్వారా జనవరి 2025 నెలకు గాను 3 లక్షల 7 వేల 91 కార్డులకు 5574.781 టన్నుల బియ్యాన్ని 592 రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్నాం. మన జిల్లాలో 19,974 నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను, 49 వేల 899 రేషన్ కార్డులలో కొత్త వ్యక్తులను నమోదు చేసే ప్రక్రియను గ్రామసభలలో విచారణ జరిపి జారీ చేయడం జరుగుతుంది.

### ఇందిరమ్మ ఇండ్లు:-

పేద, బడుగు, బలహీన వర్గాల స్వంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో నూతన గృహ నిర్మాణ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి కనీసం 3 వేల 500 ఇండ్ల చొప్పున నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రజాపాలన గ్రామసభల ద్వారా స్వీకరించిన ఇండ్ల దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి ప్రభుత్వ ఆదేశానుసారం తగు చర్యలు తీసుకుంటాము.

### మహాలక్ష్మి పథకం అమలు:-

మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ ఆడబిడ్డలకు రాష్ట్ర నలుమూలలకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా పైసా ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించ డానికి అవకాశం కల్పించాం. జిల్లాలో 9 డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు 2 కోట్ల 75 లక్షల 44 వేల 793 మంది మహిళలు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 110 కోట్ల 22 లక్షల రూపాయల లబ్ది చేకూరింది.

### రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు:-

రాష్ట్రంలో నిరుపేదలు సైతం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యాన్ని పొందాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాం. కొత్తగా 163 చికిత్సలను ప్రభుత్వం ఈ పథకంలో చేర్చింది. మొత్తం 1837 చికిత్సలకు 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందుతుంది. ఈ పథకంతో ఇప్పటివరకు 85 వేల 548 మంది పేదలకు ఉచిత చికిత్స అందించడం జరిగింది .

### రూ. 500కే వంటగ్యాస్ సిలిండర్ పంపిణీ :-

ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించాము. ఈ పథకంలో రూ. 500 రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు మన జిల్లాలో 2 లక్షల 89 వేల 725 గ్యాస్ కనెక్షన్లకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నాము.

### గృహజ్యోతితో పేదల ఇంట విద్యుత్ కాంతులు:-

అల్పాదాయ వర్గాల వారికి విద్యుత్ బిల్లుల భారం తగ్గించి, వారి గృహలలో చీకట్లను పారద్రోలి విద్యుత్ కాంతులను నింపేందుకు గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగించే ప్రతి ఇంటికీ ఉచిత వెలుగులు పంచుతున్నాం. ఈ పథకంతో మన జిల్లాలో ఇప్పటివరకూ 1 లక్ష 93 వేల 686 కుటుంబాలకు లబ్ధి చేకూరుతోంది. దీనికి గానూ ప్రభుత్వం ఇప్పటి వరకూ 7 కోట్ల 25 లక్షల రూపాయలను సబ్సిడీగా చెల్లించింది.

### రైతన్నలకు రూ. 2 లక్షల వరకూ రుణమాఫీ:-

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణాలను మాఫీ చేశాం. రుణమాఫీతో తెలంగాణలో రైతులు రుణ విముక్తులై స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారు. మన జిల్లాలో 80 వేల 515 మంది రైతులకు 721 కోట్ల 74 లక్షల రూపాయలను రుణ మాఫీ చేయడం జరిగింది. దీంతో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటున్నారు.

### సన్న వడ్లకి రూ.500 బోనస్ :-

రాష్ట్రంలో సన్న రకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సన్న రకం పండించిన రైతుకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా గడిచిన వనకాలంలో 5 వేల 580 మంది రైతులు పండించిన 30 వేల 626 టన్నుల సన్న రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. వారందరికీ క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ ను బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది.

### విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు..

తెలంగాణలో విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి "తెలంగాణ విద్యా కమిషన్"ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంగన్వాడీలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నాం. ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకూ నాణ్యమైన విద్యాబోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు ఒక మిషన్ మోడ్ లో చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. పాఠశాలలు తెరిచిన రోజునే పిల్లలందరికీ యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు అందజేశాం. విద్యార్థిని, విద్యార్థులకు షూస్, సాక్సు అందించాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలోనే జిల్లాను ఉత్తమంగా ముందుంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. పదో తరగతి ఫెయిల్ అయిన వారిపై దృష్టి సారించాం. వారి విద్యాబోధన కటినిన్యా అయ్యేలా చేస్తున్నాం. అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం జగిత్యాల,ధర్మపురి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నాం. జగిత్యాల జిల్లాలో నూతనంగా మంజూరైన కేంద్రీయ విద్యాలయంను (కే వి)ఏర్పాటు చేయుటకు విద్యా సంచాలకులు పాఠశాల విద్య, తెలంగాణ హైదరాబాద్ కి ప్రతిపాదనలు పంపడం జరిగింది. నూతనంగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయ (జే ఎన్ వి)పాఠశాలను 2025 విద్యాసంవత్సరం నుండి ప్రారంభించుటకు తగిన ప్రతిపాదనలు రూపొందించడం జరిగింది అన్నారు. ఈ రెండు కె వి, జె ఎన్ వి పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను తరగతులు ప్రారంభించుటకు తాత్కాలిక భవన సముదాయాలను సమకూర్చడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న శ్రీయుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం, సూచనలు అందిస్తున్న పార్లమెంటు సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా ఉన్నతాధికారులకు, పోలీస్ సిబ్బందికి, న్యాయాధికారులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, జిల్లా ప్రజలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా.. హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రభుత్వ విప్పు ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఎస్పీ అశోక్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్లు బిఎస్ లతా గౌతంరెడ్డి లు ప్రశంసా పత్రాలు అందజేశారు, అనంతరం వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు వారి వారి శాఖలకు సంబంధించిన అంశాలు పరికరాలు వస్తువులను ఏర్పాటు చేయగా ఆ యా స్టాల్లను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పోలీస్ సిబ్బంది ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ, వ్యాన్స్ యజమానులకు, డ్రైవర్లు కు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

**సుల్తానాబాద్ జనవరి 26(ప్రజా జ్యోతి)**



పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆదివారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ లారీ, వ్యాన్ యజమానులకు,డ్రైవర్ల కు ట్రాఫిక్ నియమ నిబంధనల పై యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో అవగాహనా సదస్సు నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇన్స్పెక్టర్ అనిల్ మాట్లాడుతూ... యజమానులకు, డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. భారీ వాహనాలు లారీల, వ్యాన్ ల వలన ప్రమాదం జరిగితే భారీ స్థాయిలో నష్టం జరిగే అవకాశం ఉంటుంది కావున లారీ డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని సూచించారు.అధిక లోడ్ తో వాహనాలు నడపకూడదని తెలిపారు.మద్యం సేవించి, మొబైల్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు అతి వేగంగా నడపడం వలన వాహనాన్ని అదుపు చేసే అవకాశం తక్కువగా ఉంటుంది. ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది కావున అతి వేగంగా నడపరాదని తెలిపారు.లారీ, వ్యాన్ లకు వెనుక, ముందు, పక్కలకు రేడియం స్టికర్స్ అంటిచుకోవలని,వాటిని తరచుగా శుభ్రపరచుకోవలని సూచించారు.వాహనాలను రహదారుల పక్కన నిలపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి కావున రహదారుల పక్కన ఎట్టి పరిస్థితుల్లోనూ నిలుపకూడదని తెలిపారు.డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారికి మాత్రమే వాహనాలను ఇవ్వాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు లేని వారికి వాహనం ఇచ్చినట్లయితే యజమాని పై కేసు నమోదు అవుతుందన్నారు.వాహన ఫిట్నెస్ మరియు సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సరియైన సమయానికి క్రమబద్దీకరించుకోవలని సూచించారు. జిల్లా రవాణ అధికారి రంగారావు మాట్లాడుతూ. ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా వాహనం నడపకూడదని తెలిపారు. ఫిట్ నెస్ లేకుండా వాహనాలు నడిపినట్లయితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం వి ఐ మసూద్, ఏ ఎన్ వి ఐ మధు తో పాటుగా సుమారు 200 మంది లారీ, వ్యాన్ ల యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ,ప్రజల స్వేచ్ఛ,సమానత్వం,హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జాతీయ జెండా ఎగురవేసిన**

**మోటార్ వైన్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్,కరీంనగర్ ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దొంత రవీందర్**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 26, (ప్రజాజ్యోతి)**




భారతదేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలందరూ స్వేచ్ఛ,సమానత్వం,పౌర హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉందని,తెలంగాణ యునైటెడ్ మోటార్ వైన్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్, కరీంనగర్ ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దొంత రవీందర్ తో పాటు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పామరాజు రామారావు కోరారు.76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కమాన్ చౌరస్తాలోని రవి ఎలక్ట్రికల్స్ వద్ద ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని తెలంగాణ యునైటెడ్ మోటార్ వైన్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్, కరీంనగర్ ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు.దొంత రవీందర్ జాతీయ పతాకన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా దొంత రవీందర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనేక దేశాలు తిరిగి ఆయా దేశాల్లోని పరిస్థితులన్నింటిని అధ్యయనం చేసి రాజ్యాంగ రూపకల్పన చేశాడని, రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ గా ఎంతో కష్టపడి దేశంలోని అన్ని వర్గాల,కులాల,మతాల, ప్రాంతాల పరిస్థితులను అవగతం చేసుకొని, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం,లౌకిక వాదం, సార్వభౌమాధికారం,ఆదేశిక సూత్రాలు,ప్రాథమిక హక్కులు కల్పించాలనే గొప్ప సంకల్పంతో ప్రపంచంలో ఏ దేశంలో లేనటువంటి రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన గొప్ప మహానీయుడు అంబేద్కర్ అని, 1950 జనవరి 26వ తేదీన దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిందని,అప్పటి నుండి 76 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులు భారత రాజ్యాంగానికి లోబడి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.కొన్ని అతిత శక్తులు భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర పన్నుతున్నట్లు ఉందని, హిందూ రాజ్యాంగా మార్చే ఆలోచనతో పరిపాలన కొనసాగిస్తూ, కులాల మధ్య, మతాల మధ్య వైశమ్యాలు సృష్టించే విధంగా ఉందని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులందరికీ ఉందని అందుకోసం ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని దొంత రవీందర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిప్పర్తి రత్నాకర్, ఉపాధ్యక్షులు,సహాయ కార్యదర్శిలు,బాడీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్ రూరల్,జనవరి 26,(ప్రజాజ్యోతి):**



76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం తీగలగుట్టపల్లిలోని తెలంగాణ భవన్ లో,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1950 జనవరి 26న దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు,దేశం, రాష్ట్రం ఉన్నతంగా ఎదగడంలో అందరం భాగస్వాములవుదామని పేర్కొన్నారు. కుల,మత,ప్రాంత,లింగ వర్ణ బేధాలు లేకుండా కలిసికట్టుగా ముందుకు సాగుతామ ని అన్నారు,ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, బోనాల శ్రీకాంత్, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, నాయకులు నవాజ్, నేతి రవివర్మ ,ఎమ్మెల్సీ అభ్యర్థి ముస్తాక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ

**చొప్పదండి, జనవరి 26 (ప్రజా జ్యోతి):**



చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జండా ఆవిష్కరణ చేశారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం, దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించబడ్డ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని అధికారులకు, పాత్రికేయ మిత్రులకు, నియోజకవర్గ ప్రజలందరికీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**సుల్తానాబాద్ జనవరి 26(ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు అధికారులు ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు కోర్టు కార్యాలయంలో సివిల్ జడ్జి దుర్గం గణేష్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వ్యవసాయ అధికారి నారా మనోహర్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ శ్రావణ్ కుమార్ మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో ఆకుల వెంకటేష్ మున్సిపల్ కూడలి వద్ద చైర్ పర్సన్ గాజుల లక్ష్మీరాజమలు సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ చిన్నకల్వల సింగిల్ విండో కార్యాలయంలో తానిపర్తి మోహన్ రావు గర్రెపల్లి సింగిల్ విండో కార్యాలయంలో జూపల్లి సందీప్ రావు కనుకుల సింగిల్ విండో కార్యాలయంలో కోట వీణ రాంరెడ్డి సుద్దల సింగిల్ విండో కార్యాలయంలో గడ్డం మైపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మెన్పాల ప్రకాష్ రావు మాజీ ఎంపీపీ బాలాజీ రావు ఎక్సైస్ సీఐ గురునాథ్ ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య ఏపీఎం శ్రీనివాస్ మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ డిప్యూటీ తాసిల్దార్ సబ్ రిజిస్టర్ సింగిల్ విండో సీఈవోలు రమేష్ సతీష్ శంకర్ సంతోష్ నాభిఉద్దీన్ డైరెక్టర్లు రైతులు అధికారులు పాల్గొన్నారు.

## అక్కినేని నాగార్జున క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్ టౌన్,జనవరి 26,(ప్రజాజ్యోతి):**

సినీ హీరో అక్కినేని నాగార్జున క్యాలెండర్ ను ఆదివారం నాగార్జున వీర అభిమాని తుమ్ నారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. తుమ్ నారాయణ మాట్లాడుతూ సెలవులు,పండగల వివరాలతో కూడిన హీరో అక్కినేని నాగార్జున క్యాలెండర్ ను రూపొందించి ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు,నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధిం చి ఆనందాల సంవత్సరం కావాలని ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ కుర్ర తిరుపతి,సత్తన్న,చిగురు వెంకటేష్,లక్ష్మణ్ (లక్కీ),మున్నా, మతి న్,అనిల్ మల్లికార్జున్,జక్కుల నవీన్,లచ్చన్న,శ్రీహరి అభిమానులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్లకు సన్మానం

**చొప్పదండి, జనవరి 26 (ప్రజా జ్యోతి):**

76 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని చొప్పదండి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. తదనంతరం చొప్పదండి మున్సిపాలిటీ లో నాలుగో వార్డ్ కౌన్సిలర్ చేపూరి హేమ–సత్యనారాయణ , ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ రాజన్నల ప్రణీత–రాజు ఐదు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా వారిని సన్మానించారు.



# సెయింట్ జార్జ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**కరీంనగర్ రూరల్,జనవరి 26,(ప్రజాజ్యోతి ):**

కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ పాఠశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు,ఎందరో మహానుభావులచే రూపొందించిన మన రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత ప్రాముఖ్యమైనదని, కుల, మత,వర్గ విభేద తారతమ్యాలు లేని ఆశయమే భారతదేశం అని మరొకసారి గుర్తు చేస్తూ, గణంతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు నిర్వహించారు, తల్లిదండ్రులకు ఆటల పోటీలు(మ్యూజికల్ చేర్, కపుల్ డాన్స్, లెమన్ అండ్ స్పూన్, ర్యాంప్ వాక్, మొదలగునవి) నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# గీర్వాణి పాఠశాలలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**చొప్పదండి, జనవరి 26 ( ప్రజా జ్యోతి ):**

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ గంగయ్య జెండాను ఎగురవేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవం గురించి, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవం(రిపబ్లిక్ డే) గా జరుపుకుంటామని భారత రాజ్యాంగం రచించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కరని, సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య ,గణతంత్ర రాజ్యాంగంగా అవతరించిందని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సూర్య కళ, ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత ,పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్ ,యోగా మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ ,అక్షయ, హైమావతి, సంజన ,అనూష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా రెపరెపలు



**చొప్పదండి ,జనవరి 26 (ప్రజా జ్యోతి ):**



చొప్పదండి మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రిపబ్లిక్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కీర్తి నాగరాజు, ఎంపీడీవో కార్యాలయంలో వేణుగోపాల రావు, తాహసిల్దార్ కార్యాలయంలో నవీన్ కుమార్, నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపల్ మంగతాయారు, ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే సీఎం లక్ష్యం

**బహదూర్ ఖాన్ పేటలో లాంఛనంగా నాలుగు పథకాలు ప్రారంభం**

**బిఆర్ఎస్,బిజెపి నేతల అసత్య ప్రచారాలను నమ్మవద్దు**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ రూరల్,జనవరి 26,(ప్రజాజ్యోతి ):**

అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు,ఆదివారం కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ ఖాన్ పేట గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యి రైతు భరోసా,ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు,కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవము సందర్భంగా జనవరి 26న ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో అర్హులైన ప్రతి లబ్దిదారుడికి పథకం అందేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు,గడచిన పది సంవత్సరాలలో 2014 తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో పేద ప్రజల సౌకర్యార్థం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,డబుల్ బెడ్ రూమ్ లు అందించలేదని, రైతుబంధు కాస్త భూస్వాముల బంధుగా మారిందని ఆరోపించారు. దొరల పాలన పోయి ప్రజా పాలన వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ప్రజల ఇబ్బందులను గుర్తించి నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తున్న అంశం రాష్ట్ర ప్రజలందరికీ శుభసూచకం అన్నారు. కొత్తగా లక్షల్లో దరఖాస్తులు వచ్చినందున జనవరి 26 నుంచి మార్చి వరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. లబదారు ఇల్లు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బిజెపి, బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరెడ్డి, ఎంపి ఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంఆర్ ఓ రాజు,ప్రత్యేక అధికారి వినయ్ సాయి,ఎంఏఓ సత్యం, ఏపిఓ శోభరాణి , పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామస్తులు లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల్ అధ్యక్షుడు కంరెడ్డి రాంరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు సాయిని తిరుపతి,మండల్ వైస్ ప్రెసిడెంట్ గుర్రం బాపు రెడ్డి, జగ్గరి కన్నయ్య, మండల్ కార్యదర్శి కక్షపాక మురళి, గ్రామ అధ్యక్షుడు బూర్గు తిరుపతి గౌడ్, బుర్ర తిరుపతి, దికొండ శంకర్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ,జనవరి 26 (ప్రజా జ్యోతి ):**



చొప్పదండి మండలం చిట్యాలపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంజూరు పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని సంక్షేమ పథకాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనిలో భాగంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మండలంలోని చిట్యాలపల్లిలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంజూరు పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న నాలుగేళ్లతో పాటు, మరో ఐదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారం చేస్తూ గ్రామాల్లో కొంతమంది ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, వారు మాత్రం పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అలాగే ఒక్క ఇళ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. అబద్ధపు ప్రచారం చేసే వారిని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి పెద్ద కొడుకునై సంక్షేమ పథకాలు వారి గడపలకు చేరవేర్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లాస్థాయి అధికారులతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందించిన సదిశా ఫౌండేషన్

**చొప్పదండి, జనవరి 26 (ప్రజా జ్యోతి ):**



మండలంలోని రెవెల్లి గ్రామానికి చెందిన సదిశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముచ్చర్ల గోవర్ధన్ రెడ్డి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. రినబుల్ రిసోర్స్ అనే అంశంపై వ్యాసరచనలో మండల తృతీయ విజేతగా నిలిచిన కే.సాహిత్య, జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన డెమోక్రసీ ఓటర్స్ పార్టిసిపేషన్ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచనలో మండల ద్వితీయ విజేతగా నిలిచిన ఏ.వైష్ణవి లకు ఒక్కొక్కరికి రూ.1024 నగదు ప్రోత్సాహకాన్ని అందించారు.అనంతరం మాట్లాడుతూ స్కూల్లోని ప్రతి విద్యార్థికి ట్రాక్ షూట్ తోపాటు షూస్ అందిస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులు చదువుతో పాటు అభిరుచి, ఆసక్తి కలిగిన విషయాలలో నైపుణ్యం పెంపొందించుకోవాలని కోరారు.సదిశ ఫౌండేషన్ స్థాపించి మిత్రుల సహకారంతో ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్ట్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు పేరున్న ప్రైవేట్ కళాశాలలో హాస్టల్ వసతితో పాటు పూర్తి ఇంటర్ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో రాణించేలా ప్రోత్సహిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ముల్కల కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆనందం,చైర్మన్, ఉపాధ్యాయులు,ఫౌండేషన్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ముత్తారం జనవరి ,26 (ప్రజా జ్యోతి )**

మండలంలోని పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేలకల జితేందర్, యుగేందర్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ నాయకుడు జితేందర్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్తారం EX జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, పి ఎస్ సి చైర్మన్ అల్లాడి యాదగిరిరావు మాజీ సర్పంచ్ సంపత్ రవు కలిసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గునుకులపల్లెలో సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం

### గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకలు ..

### – పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం – అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రపుల్ దేశాయ్



**చిగురుమామిడి జనవరి 26(ప్రజా జ్యోతి )**

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రపుల్ దేశాయ్ తెలిపారు. చిగురుమామిడి మండలం గునుకులపల్లెలో ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం జరిగింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకావాల్సి ఉండగా, చివరి నిమిషంలో ఆయన రాకపోవడంతో అధికారులు నాలుగు నూతన పథకాలు గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. గ్రామంలోని నాలుగు పథకాలకు సంబంధించి 24 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ... పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. వితంతులు, భూమిలేని నిరుపేదలు, కూలీలకు ముఖ్యంగా ఈ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.స్లాబ్ ఇళ్లలో కిరాయికి ఉంటున్నవారికి కూడా ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తిస్తుందన్నారు. అర్హులైన వారు పథకాల కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తు చేయాలని సూచించారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ...గునుకులపల్లెను మోడల్ విలేజ్ గా ఎంపిక చేయడం గ్రామస్తులు అదృష్టంగా భావించాలని.. గ్రామస్తులు సహకరించుకుని, పథకాల ఫలాలను పొందాలన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి 100% పథకాలను అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు. అనంతరంహుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. . . చిగురుమామిడి మండలం అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి ఉందన్నారు. ఆయన నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి పథంలో కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదవారి సంక్షేమం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో గ్రామస్తులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు గాదె రఘునాథరెడ్డి మాట్లాడుతూ..వ్యవసాయ అవసరాల కోసం గ్రామస్థులు ట్రాక్టర్లు కలిగి ఉన్నప్పటికీ, ట్రాక్టర్ ఉన్నవారికీ రేషన్ కార్డులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని అలాగే నూతన గ్రామ పంచాయితీగా ఏర్పడిన గునుకులపల్లెకు ఇప్పటివరకు పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులు కేటాయించబడలేదన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని కోరారు.గ్రామస్తుల సమస్యలపై స్పందించిన అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మీరు చెప్పిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పథకాల ప్రారంభోత్సవ గ్రామంగా గునుకులపల్లెను ఎంపిక చేసిన సందర్భంగా గ్రామస్తులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్ తాసిల్దార్ మద్దసాని రమేష్ ఎంపీడీవో మధుసూదన్ వ్యవసాయ అధికారి రాజు నాయుడు ఎంపీ ఓ బండ రాజశేఖర్ రెడ్డి ఏపీఎం సంపత్ గ్రామ కార్యదర్శి అరుణ్ వివిధ శాఖల అధికారులు మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బద్దం నరసింహారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొడిగ పరశురాములు కుత్బిబద్దీన్ బారతి దేవి కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపూల నరేందర్ పుల్లూరి రాజు చిట్యాల బాల్రెడ్డి కూన బాలయ్య వెన్నం రాజిరెడ్డి కూన మహేందర్ అందే సురేష్ వేణు ప్రశాంత్ వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ జెడ్ పిహెచ్ఎస్ లో గణతంత్ర వేడుకలు





**చొప్పదండి, జనవరి 26 ( ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలం రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో ప్రధానోపాధ్యాయులు శ్రీదర్ అధ్యక్షతన ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ మాట్లాడుతూ నేడు మనం 76వ గణతంత్ర వేడుకలని జరుపుకొంటున్నామని, డా॥ బి అర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా దేశంలో వ్యవస్థీకృత సంస్కరణలను రాజ్యాంగ అమలులో చిత్తశుద్ధితో నిరంతరాయంగా కొనసాగించుకొనుచూ ముందుకు వెల్తున్నామని గుర్తుచేసారు.విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, చదువునేర్పిన గురువులకు మంచిపేరు తెచ్చేలా సత్ప్రవర్తనతో మెదిలి సమాజంలో మంచి పేరుతెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుశేంద్రమణి, ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, మాజీ సర్పంచులు కర్రె శ్రీనివాస్ ,ముద్దసాని చిరంజీవి, వార్డు సభ్యులు తాటికొండ లక్ష్మీరవీందర్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్లో జెండా ఆవిష్కరణ చొప్పదండి పోలీస్ స్టేషన్లో ఆదివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ గొల్లపల్లి అనూష, కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందించటమే ప్రభుత్వ లక్ష్యం

### లబ్ధిదారుల ఎంపికలో లోపాలుంటే అధికారులపై చర్యలు తప్పవు

### పాలకుర్తి ఎమ్మెల్యే : మామిడాల యశస్విని రెడ్డి

**కొడకండ్ల / జనగామ, జనవరి 26 (ప్రజాజ్యోతి ) :**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని లబ్ధిదారుల ఎంపికలో లోపాలుంటే అధికారులపై చర్యలు తప్పవని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను కొడకండ్ల మండలంలోని నీలిబండ తండా గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఘనంగా ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందని, విత్తనాలు, సాగు పద్ధతుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహాయం చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రాధాన్యత నిరాశ్రయులకు నాణ్యమైన గృహాలు అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం రూపొందించబడిందని, ఇది లక్షలాది మంది పేద ప్రజలకు కొత్త ఆశలు పుట్టించిన పథకమని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత రేషన్ కార్డులు పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమైన ఆహార భద్రత పథకమని, ప్రతి పేద కుటుంబానికి ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదలు, బడుగు వర్గాల సంక్షేమానికి నిబద్ధతతో పని చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు సామాజిక సమానత్వాన్ని పెంచాయని, ప్రతి పేద వ్యక్తి అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు వీలుగా ఈ పథకాలు రూపుదిద్దుకున్నాయని అన్నారు. ప్రజలు అందరితో కలిసి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కోలా చంద్రమోహన్, మండల ప్రత్యేక అధికారి రవీందర్, ఎంపీడీవో శేషాద్రి సూరి, వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓ లు, పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పథక లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల బహుకరణ



**చొప్పదండి ,జనవరి 26 ( ప్రజా జ్యోతి):**

చొప్పదండిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు పట్టణానికి చెందిన కట్ట శేషమునాచారి –నాగలక్ష్మి దంపతులు 10000 రూపాయల విలువ చేసే ఆరు సీలింగ్ ఫ్యాన్లు బహుకరించారు. పాఠశాలలో విద్యార్థులు ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందడానికి తాము ఫ్యాన్లు బహూకరించామని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, భావిభారత పౌరులుగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఏ ఏ పి చైర్మన్ మంజుల, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సుందరగిరి శివారులో రెండు కార్లు ఢీ..

- ★ ఆరుగురికి త్రుటిలో తప్పిన పెను ప్రమాదం...
- ★ నుజ్జునుజ్జైన కార్లు,ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు..
- ★ ఘటన స్థలాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి



**చిగురుమామిడి జనవరి 26(ప్రజా జ్యోతి )**

:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ శివారులోని శ్రీ పామండ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలోని ప్రధాన రహదారిపై రెండు కార్లు ఆదివారం మధ్యాహ్నం ఢీ కొన్నాయి.హుస్నాబాద్ నుండి కరీంనగర్ కు వస్తున్న కరీంనగర్ కు చెందిన కటకం శ్రీనివాస్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో పాటు ఒక బాబుతో కలిసి కారులో కరీంనగర్ కు వస్తుండగా రోడ్డు పక్కన గోగు పువ్వు తెంపుకునేందుకు వెళ్లి తిరిగి కారుతో రోడ్ ఎక్కుతుండగా హుస్నాబాద్ నుండి కరీంనగర్ వైపు వస్తున్న కరీంనగర్ లోని జ్యోతి నగర్ కు చెందిన మాచర్ల కుమార్ అనే వ్యక్తి కారు రెండు ఒకదానికొకటి ఢీకొట్టాయి.ఈ సంఘటనలో రెండు కార్లు చాలావరకు డ్యామేజ్ అయ్యాయి. అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ప్రాణాపాయం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అక్కడికి వెళ్లి ఘటన స్థలాన్ని పరిశీలించి ధైర్యం చెప్పారు.

## మచ్చుపేటలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణి



**ముత్తారం జనవరి, 26 (ప్రజా జ్యోతి )**

మండలంలోని మచ్చుపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో ప్రారంభించడం జరిగింది. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు మండల అధికారులు లబ్ది దారులకు ప్రొసీడింగ్స్ జా రీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి&మండల ప్ర త్యేక అధికారి,ఎంపీడీవో, ఎంపీఓ, ఎమ్మార్వో, మండల వ్యవసాయ అధికా రి, ఎస్సై, ఏఈఓ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, మరియు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ముత్తారం జనవరి, 26 (ప్రజా జ్యోతి)**

మండలంలోని అన్ని గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సుమన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేష్, పోలీస్ స్టేషన్ లో ఎస్సె నరేష్ అన్ని పార్టీ కార్యాల దగ్గర గ్రామ అధ్యక్షులు మండలంలో మండల శాఖ అధ్యక్షు లు పార్టీ జెండా ఎగురవేసి ఘనంగా గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు, మండలంలోని పాఠశాలల్లో జెండా ఆవిష్కరించి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన దుద్దిళ్ళ శ్రీను బాబు



**రామగిరి, జనవరి 26 (ప్రజాజ్యోతి) :**

ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వ్యక్తుల బాధిత కుటుంబాలను శ్రీపాదటి ట్రాస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదివారం పరామర్శించారు. మండలంలోని ఆదివారంపేట గ్రామములో మైదం లలితమ్మ ఇటీవల మృతి చెందగా వారి దశ దిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూల మాలవేసి వారి కుటుంబ సభ్యులను, వేపచెట్టు రాధమ్మ మరియు వేపచెట్టు వెంకయ్య, జడల రాణి వాల్ల అమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనారోగ్యంతో బాధ పడుతున్న వేపచెట్టు రాజేష్ ,చెవుల కోటిలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాగేపల్లి గ్రామములో మట్ట కొమురయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తో ట చంద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపు, మాజీ ఎంపీపీ లు ఆరెల్లి దేవక్క కొమురయ్యా గౌడ్, కోరకొప్పుల నీరజ తులసీ రాం గౌడ్, యువజన కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, ఐఎన్టియుసి ఆర్జీ–త్రి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, నాయకులు తీగల సమ్మయ్య, అ ట్టే తిరుపతి రెడ్డి, మైదం బుచ్చయ్య, వేపచ్చేట్టు రాజేశం, రాం నారాయణ, మట్ట రాజు కుమార్, కన్నూరి నర్సింగ్ రావు, కన్నూరి సంతోష్ పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ లో గణతంత్ర వేడుకలు

**కరీంనగర్ క్రైం,జనవరి 26,(ప్రజాజ్యోతి):**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గాడ్స్ వద్ద ఆదివారం గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి,అడిషనల్ డిసిపి ఏ లక్ష్మినారాయణలు హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు,అనంతరం పోలీసు అధికారులకు,సిబ్బందికి సీట్లు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమాల్లో కమీషనరేట్ లోని పోలీసు ఉన్నతాధికారులు,మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలి

**ఆర్జీ – 3 జీఎం నరేంద్ర. సుధాకర్ రావు**

**రామగిరి, జనవరి 26 (ప్రజాజ్యోతి) :**



76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి సంస్థ రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ప్రధాన వేడుకల్లో రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి నిర్వహించిన కవాతు ప్రదర్శనలో భాగంగా ఏరియా సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1950, జనవరి 26 న అమలులోకి వచ్చిందన్నారు. ప్రజలే పాలకులుగా రూపుదిద్దుకున్న మన భారత దేశానికి ఒక దశ, దిశ కల్పించడం కోసం రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారిని మనం మరిచిపోలేమన్నారు. వారు దేశంలోని భిన్న నాగరికతలు, భిన్న మతాలు, కులాలు, ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని గ్రహించి, హక్కుల కోసమే కాకుండా, బాధ్యతలను కూడా తెలుసుకొని జీవించాలన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఉద్యోగి వారి వారి స్థాయిలో బాధ్యతతో కూడిన విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా పని చేస్తేనే సంస్థ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సహకారం, ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి సహకారంతో ఏరియా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం ఎన్నో సామాజిక, సం క్షేమ కార్యక్రమాలు చేపట్టడమే కా కుండా, సంస్థ సామాజిక బాధ్యత క్రింద కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. గత సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారత్సోవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహు మతి ప్రధానం చేశారు. కోల్ ఇండియా స్థాయిలో వివిధ విభాగాల్లో గెలుపొందిన వారిని సన్మానించారు. సెక్యూరిటీ సిబ్బందికి నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.వెంకటరమణ, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్టోటుజియం జి.రఘుపతి, సత్యనారాయణ, ఏజీఎం ఫైనాన్స్ శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు కె.నాగేశ్వరరావు, జె.రాజశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు చంద్రశేఖర్, షబ్బీరుద్దీన్, రాజారెడ్డి, జనార్ధనరెడ్డి, రామ్మోహన్, రాజేంద్ర ప్రసాద్, కళ్యాణ్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, సేవా సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 లో జెండాకు దక్కని గౌరవం

**– ప్రస్ఫుటమైన సింగరేణి అధికారుల బాధ్యతారాహిత్యం**

**– సామాజిక మధ్యలో జరిగిన చర్చ**

**– ఉ : 11 గంటలకు హుటాహుటిన జెండా ఆవిష్కరణ**

**రామగిరి, జనవరి 26 (ప్రజాజ్యోతి) :**

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన పర్వదినంగా దేశ ప్రజలందరూ జనవరి 26న త్యాగదనుల స్మరణతో, దేశం పై అత్యంత భక్తి భావంతో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాజ్యాంగం ఏర్పడిన తర్వాతనే దేశంలో రాజకీయ సామాజిక సమాతుల్యాత ఏర్పడ్డాయనేది ఎంత సత్యమో, రాజ్యాంగంలో అమలుపరిచిన రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ ఉద్యోగాలు కల్పించబడ్డాయి అనేది అంతే సత్యం.. కానీ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్. అంబేద్కర్ కృషి ఫలితంగా రిజర్వేషన్ ఫలాలు అందుకొని ఉద్యోగాలు సాధించి, ఉన్నతంగా జీవనం సాగిస్తున్న సింగరేణి సంస్థ పరిధిలోని రామగుండం ఏరియా త్రీ లోని అధికారులు కొందరు ఆ రాజ్యాంగానికి అమలుపరిచిన రోజును అ గౌరవపరిచే విధంగా వ్యవహరించిన తీరు విస్మయానికి గురిచేసింది. ప్రభుత్వ ప్రభుత్వం మద్ద సంస్థల్లోని కార్యాలయాల్లో భారత స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలలో విధిగా జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించడం ఆనవాయితీ. కాగ సెంటినరీ కాలనీలోని సింగరేణి సంబంధించిన పీఓ, ఎక్స్ప్లసివ్, వీటిసి మూడు శాఖల కార్యాలయాలు కొలువు దీరిన భవనం ఆవరణలో, జనవరి 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ జరపకుండా ఉండటం కార్మిక వర్గంలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ



విషయం కాస్త సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొట్టడంతో కనువిప్పు కలిగిన సంబంధిత అధికారులు దిద్దుబాటు చర్యలకు పూనుకొని ఉదయం 11 గంటల సమయంలో జెండా ఆవిష్కరణ జరిపి మామ అనిపించారు. ఈ విషయం మరల చర్చకు దారితీయగా, రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తూ రాజ్యాంగ అమలుపరిచిన రోజునా అధికారిగా తాను చేయాల్సిన పనినీ విస్మరించడం ఆ అధికారుల బాధ్యతరాహిత్యాన్ని బట్టబయలు చేసిందని పలువురు, సామాజిక మాధ్యమాల్లో చర్చ జరగకపోయి ఉంటే ఆ భవనంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరగక పోయి ఉండేదేమోనని కొందరు , వేడుకల సందర్భంగా ఎంత బిజీగా ఉన్నా, సొంత కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేయకుండా ఉండేంతగా ఏం అవసరం వచ్చిందని మరికొందరు నేటిజన్ లు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఇంతటి బాధ్యతారాహిత్యానికి పాల్పడిన సదరు అధికారులపై, సింగరేణి ఉన్నతాధికారులు ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారో, మామూలేనని వెనుకేసుకొస్తారో చూడాలంటున్నారు పలువురు కార్మికులు, కార్మికేతరులు , మేధావి వర్గం.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొడకండ్ల / జనగామ, జనవరి 26 (ప్రజాజ్యోతి) :**

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కోలా చంద్రమోహన్ పతాక ఆవిష్కరణ జరిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పరవస్తు శేషాద్రి సూరి, పోలీసు స్టేషన్ లో ఎస్సె చింతా రాజు, ఉప కోశాధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరికృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు, రైతు సేవా సహకార సంఘంలో వైస్ చైర్మన్ మేటి సోమరాములు, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ సత్యవతి, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి మహేష్ కుమార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ కిషోర్, తపాలా కార్యాలయంలో హెడ్ పోస్ట్ మాస్టర్, ఎమ్మార్సీ భవన్ లో ఎంఈఓ వై.గ్రేస్ కజియారాణి, విద్యుత్ ఉపకేంద్రంలో ఇంచార్జ్ ఏఈ రాజేష్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ, వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు, పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, యువజన సంఘాలు, కుల సంఘాలు, తదితర కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు

**– రత్నాపూర్ లో నాలుగు పథకాల మంజూరు పత్రాల పంపిణీ**

**– మంథని ఆర్డీఓ సురేష్**

*రామగిరి, జనవరి 26 (ప్రజాజ్యోతి ):*




అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయబడతాయానీ మంథని ఆర్డీఓ సురేష్ తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఈ నాలుగు పథకాల ప్రారంభోత్సవాన్ని మండలంలోని రత్నాపూర్ గ్రామంలోనీ రైతు వేదికలో మంథని ఆర్డీవో సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని ఈ పథకాలను ప్రారంభిస్తున్నట్లు, రామగిరి మండలంలో రత్నాపూర్ గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక అయిందన్నారు. గ్రామంలో మూడు విడుదలగా సాగిన సర్వే ఆధారంగా ఈ నాలుగు పథకాలకు అర్హులను గుర్తించామన్నారు. ఈ పథకాల అమరుపక్రియ నిరంతరం జరుగుతుందని దరఖాస్తు చేసుకొని వారు దరఖాస్తు చేసుకున్న వివరాలను విచారించి అర్హులను ఎప్పటికప్పుడు ఎంపిక చేస్తామన్నారు. నూతన రేషన్ కారడ్ల పంపిణీతో పాటు రేషన్ కార్డు జాబితాలో చేరికలకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, ఇప్పటికి రేషన్ కార్డు ఉండి ఆ జాబితాలో పేరు లేని వారు రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలనీ మండల ప్రత్యేక అధికారి, డీసీఎస్ఓ రాజేందర్ పేర్కొన్నారు, రైతు భరోసా కొరకు భూమి ఉండి పట్టా పాస్బుక్ అందని వారు కార్యాలయంలో సంప్రదించాలని ఎమ్మార్వో రామచంద్రారావు అన్నారు. మంజూరు పత్రాలు అందనీ వారు, బాధపడాల్సిన పనిలేదని, పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కోనసాగుతుందని, దరఖాస్తుదారులు వారు అర్హులయ్యే పథకాలకు సంబంధిత కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని ఎంపీడీవో శైలజా రాణి తెలిపారు. పైలెట్ గ్రామంలో ఎంపికైన రత్నాపూర్ గ్రామంలో 333 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 284 మందికి రైతు భరోసా, 128 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 134 మందికి రేషన్ కార్డుల మంజూరు పత్రాలు అధికారులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్.హేచ్.ఓ ఎస్సై చంద్రకుమార్, ఎస్సై దివ్య, నయీబ్ తాసిల్దార్ మానస, ఎంపీఓ ఉమేష్, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఆర్ఐ మహేష్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ సంపత్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్, ఎఓ నవీన్, ఏపిఓ లక్ష్మణ్, గ్రామ కార్యదర్శి గంగుల సంతోష్, కారాబారి కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రదానంతో కార్యకర్తలలో నూతన ఉత్సాహం...**

**ప్రజాసేవకు దక్కిన అరుదైన గౌరవం...**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ బిక్షపతి మాదిగ....**

*కోనరావుపేట జనవరి 26 (ప్రజాజ్యోతి ):*



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి,మండల అధ్యక్షుడు కొమ్ము రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రజాసేవకు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బిక్షపతి మాదిగ మాట్లాడుతూమంద కృష్ణ మాదిగ ముప్పై యేళ్ళుగా ఎన్నో సామాజిక,ప్రజా ఉద్యమాలు చేస్తున్నారని,అంటరాని జాతికి ఆత్మగౌరవం ఇచ్చిన మహా నేత,ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త,వికలాంగుల పెన్షన్ల ప్రదాత,వృద్దులు, వితంతువుల పెద్ద దిక్కు, తెలంగాణ అమరుల కుటుంబాల భరోసగా నిలిచారని,తెల్ల రేషన్ కార్డుల ప్రదాత,ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన మంద కృష్ణ మాదిగ ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజల కోసమే జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రధానం చేస్తున్నందుకు యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గొర్రె సుధాకర్, మాదిగ,కుమ్మరి దిలీప్ మాదిగ,మండల ప్రధానకార్యదర్శి బొడ్డు శంకర్ మాదిగ,కార్యదర్శి జింక హానొక్ మాదిగ, కార్యవర్గ సభ్యులు:మునిగే లక్ష్మణ్ మాదిగ,మాల్కపేట గ్రామ శాఖ అధ్యక్షుడుబుర్ర స్వామి మాదిగ,కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు,మల్యాల నాగరాజు మాదిగ,నిమ్మపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు,మల్యాల మనోజ్ మాదిగ,మాల్కాపేట మాజీ సర్పంచ్ కన్నం వరలక్ష్మి అంజయ్య మాదిగ, వివిధ గ్రామాల కుల పెద్ద మనుషులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎల్ఏ అధ్యక్షుడి గా రహమాన్ భారి విజయం...!

**భారీ మెజారిటీతో గెలిపించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు**

**మీకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తా**

**టిపిటిఎల్ఏ ప్రెసిడెంట్ రహమాన్**

*జమ్మికుంట,జనవరి26, ( ప్రజాజ్యోతి ):*



తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్– టిపిటిఎల్ఏ అధ్యక్ష పదవికి ఎన్నికలు ఆదివారం జమ్మికుంట పట్టణంలో లోటస్ పాండ్ స్కూల్ ఎన్నికలు నిర్వహించారు.. నిర్వహించిన ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా మొత్తం ఓట్లు 479కి కాను 423 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఇందులో రహమాన్ కి 233 ఓట్లు, స్వర్ణలతకి 102 ఓట్లు, జగన్ కి 85 ఓట్లు వచ్చాయి.. మహమ్మద్ రహమాన్ తమ సమీప అభ్యర్థి పైన 131 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు.. ఈ ఎలక్షన్ కి ఎన్నికల అధికారి గా లోటస్ పాండ్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ఎన్నికల కమిటీ సభ్యులు కొండ విజయ్,చుక్క భాస్కర్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, చింతం రాజేందర్, మేకల శ్రీనివాస్ యాదవ్ లు వ్యవహారించారు. ఎన్నికల్లో జమ్మికుంట పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులు లెక్చరర్ అందరూ పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలుపొందిన రహమాన్ కి ఎన్నికల అధికారి కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు అధ్యక్షత ధ్రువీకరణ పత్రం అందించి అభినందించారు.. కార్మిక సంఘ నాయకుడు సామ్రాజ్యం లు అభినందించారు.ఈ సందర్భంగా అధ్యక్షునిగా గెలుపొందిన రహమాన్ మాట్లాడుతూ నన్ను నమ్మి భారీ మెజారిటీతో గెలిపించిన నా టిపిటిఎల్ఎ కుటుంబ సభ్యులందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్న అని, ఎన్నికలలో నేను మీకు ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేర్చి సంఘ అభివృద్ధి కోసం సభ్యుల సంక్షేమం కోసం పనిచేస్తానని, నన్ను గెలిపించిన మిత్రులు శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నని అన్నారు...ఈ ఎన్నికలలో జమ్మికుంట పట్టణం లోని పాఠశాలల, కళాశాలలో ఉన్న టీచర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



*కోనరావుపేట జనవరి 26 (ప్రజాజ్యోతి ):*

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాహసిల్దార్ విజయప్రకాష్ రావు, ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఎస్సై ప్రశాంత్ రెడ్డి, ఏపీఎం రాకేష్ లు జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం సిద్ధించిన తర్వాత గణతంత్ర దేశంగా అవతరించడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అప్పటి ప్రధానమంత్రి కి అందజేశారని, రాజ్యాంగ బద్ధమైన పాలనను ప్రజలకు అందించేందుకు ఎందరో నాయకులు కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఎలుసాని ప్రవీణ్ కుమార్,గిర్దావర్ రాజశేఖర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తినేది మొగని సొమ్ము... పాడేది మంది పాటనా

**నగర మేయర్ పై నిప్పులు చేరిగిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు**



*కరీంనగర్ టౌన్, జనవరి 26, ప్రజాజ్యోతి,*

ఆదివారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని ఆధ్వర్యంలో జిల్లా బీసీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, హాజరై మాట్లాడుతూ తినేది మొగని సొమ్ము... పాడేది మంది పాట అన్న చందంగా,నిన్న మొన్నటి వరకు ఒక పార్టీ నుంచి ఒక పార్టీకి వీడి ఇప్పుడు బిజెపిలో చేరగానే తన తప్పు ఒప్పులను కప్పిపుచ్చుకునేందుకు కరీంనగర్ మేయర్ సునీల్ రావు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ పై ఇష్టం వచ్చినట్లుగా అబద్ధాలు చెబుతూ తన పూట గడుపుకునేందుకు బిజెపిలో మెప్పు పొందేందుకు చేరారన్నారు.తాను మొదట కాంగ్రెస్ లో ఉన్నప్పుడు ఎమ్మెస్సార్ దయాభిక్షతో కాంగ్రెస్ లో ఉన్నత పదవులతో లబ్ధి పొంది ఆ తరువాత టిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ సహకారంతో కరీంనగర్ మేయర్ పదవిని సొంతం చేసుకున్నారని, ఏ రాజకీయ నాయకుల దగ్గరనైనా, కార్పొరేటర్ల దగ్గర నుంచి 15% కమిషన్ ఇచ్చిన తర్వాతేనే పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేసేవారని, అంతేకాక ఆయన మొదట పౌరుడు అనే సంగతే మరిచిపోయి కరీంనగర్ పట్టణ ప్రజలకు చేసింది ఏమీ లేక ఉజ్వల పార్కు , కాలోజీ నగర్ దగ్గర ఉన్న ఆక్రమించిన భూమిని కాపాడడం కోసం గంగుల కమలాకర్ పై ఇష్టం వచ్చినట్లుగా అబద్ధాలు చెబుతూ నీతులు వల్లిస్తున్నారన్నారన్నారు.మీరు గత ఐదు సంవత్సరాల నుండి గంగుల కమలాకర్ తో తిరుగుతున్నప్పుడు ఇలాంటి విషయాలు మీకు గుర్తు రాలేదా అని ఇప్పుడు ఎందుకు బయట పెడుతున్నారని గంగుల కమలాకర్ కార్పొరేట్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా మంత్రిగా ఎన్నో అభివృద్ధి పనులు చేసి మన కరీంనగర్ పట్టణ ప్రజలలో ఒక అభిమాన ముద్ర వేసుకున్నారని మీలాగా తిన్నింటి వాసాలు లెక్కపెట్టే పని చేయలేదన్నారు. ఇప్పటికైనా మీరు మా బీసీ కేంద్ర సహాయ హోం శాఖ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ను తను చేసే అభివృద్ధి పనులకు అడ్డుపడకుండా నీచ రాజకీయాలు చేయకుండా ఒక కార్యకర్తల దూరంగా ఉండి చూసుకుంటు ఉండాలని లేనిచో నేను ఇలాగా నే చేస్తాను అని విర్రవీగితే నీకు సరైన బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు దుప్పటపల్లి మురళి, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ లో అర్హులందరికి పథకాల మంజూరు పత్రాల పంపిణి

– మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ నాయకుల ధన్యవాదలు



**రామగిరి, జనవరి, 26 (ప్రజాజ్యోతి ) :**

నాలుగు పథకాల ప్రారంభోత్సవం సందర్భంగా, పైలెట్ గ్రామంగా రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి, నాలుగు పథకాలకు గ్రామంలోని అర్హులందరికీ మంజూరు పత్రాలను మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబుకు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ.శ్రీనుబాబు లకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండు అంజయ్య, కేక్కర్ల శ్రీనివాస్ గౌడ్, కండె పోశం, బోగే ప్రకాష్, జీకే యాదవ్, అవినాష్ గౌడ్, మట్ట రాజ్ కుమార్ లు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్లకు 337 మంది అర్హులుగా ఎంపీక కాగ 333 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 133 అర్హులుగా ఎంపికవగా 128 మందికి, రేషన్ కార్డులకు 90 మంది అర్హులుగా ఎంపికవగా, గ్రామ సభ జరిగిన రోజు వచ్చిన దరఖాస్తులను సైతం పరిగణలోకి తీసుకొని పరిశీలించి 134 మందికి, రైతు భరోసా కు 284 మందికి మంజూరు పత్రాలు అధికారులు పంపిణీ చేశారని తెలిపారు. రత్నాపూర్ గ్రామానికి సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరయ్యాయాన్నారు.

## గణతంత్ర వేడుకల్లో జెండా ఆవిష్కరించిన డాక్టర్ ప్రసన్న హరికృష్ణ



**కరీంనగర్ బ్యూరో, జనవరి 26, (ప్రజాజ్యోతి )**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కరీంనగర్‌లోని స్థానిక భగత్ నగర్ లో గల ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రసన్న హరికృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నప్పటికి నిరుద్యోగ సమస్యను అధికమించడానికి సరైన ప్రణాళికలను ప్రభుత్వాలు పాటించకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు జటిలమవుతున్నప్పటికి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. రానున్న నాలుగు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమర్ధవంతుడిని, నిరుద్యోగ సమస్య గురించి ప్రశ్నిస్తూ పరిష్కర దిశగా కృషి చేసే తనకు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా పట్టభద్రులకు ఆయన విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్మీ జవాన్ పి.అశోక్, భగత్ నగర్ కాలనీ అసోసియేషన్ బాధ్యులు, ప్రసన్న హరికృష్ణ టీం సభ్యులు, పట్టభద్రులు పాల్గోన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**రామగిరి, జనవరి 26 (ప్రజాజ్యోతి ) :**



మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో సెంటనరీ కాలనీ లోని తెలంగాణ చౌరస్తాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ జాతీయ జెండాని ఆవిష్కరించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి జన్మదినం సందర్భంగా సెంటనరీ కాలనీలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగిరి మండల అధ్యక్షులు కొండు లక్ష్మణ్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ తొట్ల రాజు, కందుల రమేష్, కందుల మహేష్, చిదూరల శివ, సిరారపు వెంకటేష్, బూత్ అధ్యక్షులు రసూరి అరుణ్, నాంసాని మహేష్, మైదం సందీప్, కొత్త కమలాకర్, రొడ్డ వరలక్ష్మి, మిల్కూరి శ్రీనివాస్, మునుగోటి రాజేష్, మునుగోటి రాకేష్, సతీష్ మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగవ ఇంటర్ స్టేట్ చాంపియన్షిప్ బ్రోచర్ ను ఆవిష్కరించిన పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

**చిగురుమామిడి జనవరి 26(ప్రజా జ్యోతి )**



పెద్దపల్లిలో ఫిబ్రవరి 16న జరిగే నాలుగోవ ఇంటర్ స్టేట్ చాంపియన్షిప్ బ్రోచర్ ను పీసీసీ అధ్యక్షులు,తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా బ్రోచర్ ను ఆదివారం ఆవిష్కరించినట్లు కరీంనగర్ జిల్లా స్పోర్ట్స్ కరాటే డు కరాటే ఇండియన్ ఆర్గనైజేషన్ కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్ తెలిపారు.చిగురుమామిడి మండల కేంద్రంలో డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని గాంధీభవన్ లో బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మరియాపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించినట్లు చెప్పారు. అనంతరం బ్రోచర్ ను ఆవిష్కరించరన్నారు.ఈ కార్యక్రమంలో సుదర్శన్, శ్రీనివాసన్,రామస్వామి, శివరాజ్, పలువురు మాస్టర్లు పాల్గొన్నారు.

## జాతీయ పతాక ఆవిష్కరణ

### భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వేడుకలు

### మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ



**కోనరావుపేట జనవరి 26 (ప్రజాజ్యోతి):**

రాజన్న సిరిసిల్లకోనరావుపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బాలాజీ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఇక్కడ భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు స్టడీ మెటీరియల్ వితరణ

**కోనరావుపేట జనవరి 26 (ప్రజాజ్యోతి ):**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతుండగా అందులో 15 మంది విద్యార్థులకు వెంకట్ ఫౌండేషన్, కరీంనగర్ వారు విద్యార్థులకు అన్ని సబ్జక్టులకు స్టడీ మెటీరియల్ అందించారు.మిగిలిన 20 మంది నిమ్మపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మానుక సత్యం 5,600 రూపాయల విలువగల స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నా ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన వెంకట్ ఫౌండేషన్, మానుక సత్యం గారికి కృతజ్ఞతలు తెలిపారు. స్టడీ మెటీరియల్ దాత మానుక సత్యంను పాఠశాల తరుపున, విద్యార్థుల తరుపున,శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, వేముల జ్ఞానేందర్, దుమాల రమానాథరెడ్డి, చకినాల భాస్కర్, ముక్కుర్తి హనుమాన్లు గౌడ్, వనిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ నాలుగు పథకాల అమలు

### అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

### మండల ప్రత్యేక అధికారి ఆర్డీవో రాజేశ్వర్

**కోనరావుపేట జనవరి 26 (ప్రజాజ్యోతి ):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 76 వసంతాలు పూర్తి చేసుకున్న గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల ప్రత్యేక అధికారి ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు.ఆదివారం మండలంలోని కొలనూరు గొల్లపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ఆర్డీవో రాజేశ్వర్ హాజరై లబ్దిదారులకు పత్రాలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకా ఆయా గ్రామాల్లో పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే సంబంధిత కార్యాలయాల్లో అర్జీలు అందజేయాలని సూచించారు. గ్రామంలో 30 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు 20 ముందుకి రేషన్ కార్డులు 16 ఆత్మీయ భరోసా, 11 లక్షల 81,000 మొత్తం రైతు భరోసా గ్రామంలోని రైతులకు ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు ఈ పథకాల అర్హులైన అందరికీ అందజేస్తామని ఇవి నిరంతర ప్రక్రియని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య ,పిడి చిన్నయ్య ,తాహసిల్దార్ విజయ ప్రకాష్, రావు , ఎంపీడీవో శంకర్ రెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ ఎలుసాని ప్రవీణ్, డీఈ భాస్కర్, గర్దావర్ లు రజిని,రాజశేఖర్, మాజీ సర్పంచ్ బొజ్జ వసంత మల్లేశం పంచాయతి కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

**కొనరావుపేట జనవరి 26 (ప్రజాజ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా మండలంలో భారతీయ జనతా పార్టీ లో సంస్థాగతంగా బలోపేతానికి కృషి చేస్తున్న కార్యకర్తలకు వివిధ గ్రామాల వారీగా బాధ్యతలను మండల ప్రధాన కార్యదర్శి భైరగోయిని సురేష్ వెంకట్రావు పేట,మండల కోశాధికారిమైలారం వెంకటేష్ ధర్మారం,ఉపాధ్యక్షుడు ఎడ్ల సుధాకర్ వటిమల్ల,కార్యవర్గ సభ్యులు అన్నీవేని రాములు నాగరం లకువివిధ బాధ్యతలు ప్రకటించారు.



# సీఐ నిరంజన్ రెడ్డిని సన్మానించిన పోలీస్ సిబ్బంది

### మాకు ఆదర్శం. ఆయన అవిశ్రాంత కృషికి ఈ అవార్డు నిదర్శనం: ఎస్సై కిరణ్ కుమార్



**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 26, ప్రజా జ్యోతి:** డివిజన్ పరిధిలోని గత కొంతకాలంగా విధులు నిర్వర్తిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ నిరంజన్ రెడ్డి కి ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మె డల్ రావడం పట్ల పోలీసులందరికీ గ ర్వకారణమని పట్టణ పోలీసులు కొనియాడారు.35 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు అవిశ్రాంతంగా సేవలందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం 2025 సందర్భంగా ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా, మెట్ పల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్, సిఐ ఆఫీస్ సిబ్బంది అం దరూ కలిసి సీఐ నిరంజన్ రెడ్డి ని ఘ నంగా సన్మానించారు.సీఐ నిరంజన్ రెడ్డి అవిశ్రాంత సేవలు, కర్తవ్య నిష్ఠకు ఈ అవార్డు నిదర్శనం. పోలీస్ శాఖ లో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించడం పట్టణ ప్రజలందరికీ గర్వకారణం.ఈ అవార్డు లభించడం పట్ల కెరీర్ లో ఒక మైలురాయి గా నిలిచిపోయిందని. ఈ అవార్డు తనకు ప్రేరణగా ఉంటుందని . పోలీస్ శాఖకు మరింత కృషి చేయాలనే స్ఫూర్తిని ఇస్తుందని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపినారు.

## జెండాను ఎగురవేసిన వార్డు కౌన్సిలర్



**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి26, ప్రజా జ్యోతి:** పట్టణంలోని దుబ్బవాడ ప్రాంతంలో76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్నేహ సేన యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన జాతీయ జెండా పథకాన్ని ఆవిష్కరించిన 23 వ వార్డు కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్క కమిటీ మాజీ డైరెక్టర్ లీడర్ అలీమ్, బి.ఆర్.ఎస్.వై నియోజవర్గ నాయకులు ఓజ్జల శ్రీనివాస్,యూత్ సభ్యులు శివ, చరణ్, గంగాధర్,గంగరాజు, అరుణ్,అనిల్, బాలకంతం స్వరాజ,వార్డు సభ్యులు పుప్పాల రాజన్న, పుప్పాల గంగారెడ్డి, బచ్చు నర్సయ్య, మధు దానవీని శీను,నరసయ్య,మైనార్టీ నాయకులు షాదుల్లా, వార్డు సభ్యులు ఆల్ హుద యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 26, ప్రజా జ్యోతి:** గణతంత్ర దినోత్స వం సందర్భంగా ప ట్టణంలోని కోరుట్ల నియోజకవర్గం ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు బర్ల సా యన్న, జేఏసీ సభ్యుల జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బౌద్ధ దమ్మ బిక్షులు బంతి సత్య బోధి తెలంగాణ, బుద్ధ రతన్ బీహార్ వారు పాల్గొ న్నారు. ఎస్సీ ఎస్టీ జేఏసీ సంఘ సభ్యులు మేకల హన్మండ్లు,బాల్క శంకర్, బోడే లక్ష్మణ్, గోరుమంతుల సురేందర్ , సామెల్, శ్రీనివాస్, నాగరాజ్, చంద్రయ్య, ప్రదీప్, అరవింద్, ఆశాలు, నీలకంఠం, వినోద్, జెసి సభ్యులు పాల్గొన్నారు.

## ముస్త్యాలలో ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు



**రామగిరి, జనవరి 26 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ముస్త్యాల గ్రామంలో ఘ నంగా రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలను పెద్ద పల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు, తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నిర్వహించారు. జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం లావణ్య మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం మహనీయుల త్యాగ ఫలితం సందర్భంగా రాజ్యాంగం ద్వారా భారతీయులకు హక్కులను కల్పించిన రోజు జనవరి 26 అని, బాబా సాహెబ్ అంబేద్కర్ ద్వా రానే సాధ్యమైందన్నారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరు ఈ తరం యువతి యువకులు భారత స్వతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని నవనిర్మాణం కోసం పాటుపడాలని కోరారు. గ్రామ కార్యదర్శి ఆషేయ నిషాత్, స్కూల్ హెచ్ఎం జయ, కాంగ్రెస్ పార్టీ రామగిరి మండలం కన్వీనర్ మహేశ్వర్ రావు, టీచర్ మల్లీశ్వరి, అంగన్వాడీ టీచర్ నాగమణి, కారోబార్ శంకర్, పిల్డ్ అసిస్టంట్ సంపత్, ఎనగందుల తిరుపతి సంజీవ్ నిలం శ్రీనివాస్ రఘు ఓదెలు ప్రశాంత్ స్వామి అశోక్ శంకర్ పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కొడిమ్యాల,జనవరి 26,(ప్రజాజ్యోతి ):** మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,విద్యా సంస్థలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్,పోలీస్ స్టేషన్ లో ఎస్సై సందీప్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ జ్యోతి,వివిధ గ్రామాల్లో సెక్రటరీలు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## సీఐని సత్కరించిన ఎన్.ఎస్.యు.ఐ భరత్ రాజ్



**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 26, ప్రజా జ్యోతి:** మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి కి కేంద్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం 2025 సందర్భంగా ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక అయిన సందర్భంగా సత్కరించిన ఎన్.ఎస్.యు.ఐ పట్టణ విభాగ నాయకులు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ నిరంజన్ రెడ్డి మరింత ఉన్నత పథకాలు సాధించాలని, ఆశిస్తూ మంచి మంచి సేవలు ఇంకా సమాజానికి అందించాలని కోరినారు...ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ కోరుట్ల నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భారత్ రాజ్ , కోరే రాజ్ కుమార్, సమీర్,శ్రీలాక్ తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ లో అర్హులైన 61మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు,142మందికి ఇందిరమ్మ ఇళ్లు,768మందికి 47 లక్షల రూపాయల రైతు భరోసా

### –ప్రభుత్వ విప్ అడ్లూరి





**ధర్మపురి (జనవరి 26)ప్రజా జ్యోతి:** ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలో ఆదివారం రోజున ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని నాలుగు పథకాలను అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించినారు.అర్హులైన లబ్ధిదారులకు సాంక్షన్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా నాలుగు పథకాలను ప్రారంభించడం జరుగుతుందనీ,అందులో భాగంగా ధర్మపురి మండలంలోని కమలాపూర్ గ్రామంలో అర్హులైన 61 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు,142 మందికి ఇందిరమ్మ ఇళ్లు,768 మందికి 47 లక్షల రూపాయల రైతు భరోసా ను అందించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని,లిస్టులో పేర్లు రానివారు ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని,తన నియోజకవర్గంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాలు అమలు చేయించే బాధ్యత తానే తీసుకుంటానని,ఇటీవల ఉత్తమ్ కుమార్ జైన గ్రామానికి వచ్చినప్పుడు కూడా ఈ ప్రాంత సాగునీటి విషయం పైన వారితో మాట్లాడటం జరిగిందని,అదే విధంగా అరపెల్లి నుండి రాయపట్నం వరకు లిఫ్ట్ల నిర్వహణ కూడా ప్రభుత్వమే చేపట్టాలని వారిని కోరడం జరిగిందని,వారు కూడా ఇట్టి విషయాలపై సానుకూలంగా స్పందించారని,రైతుల సాగుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు




**కొడిమ్యాల,జనవరి 26,(ప్రజాజ్యోతి ):** ఇందిరమ్మ ఇండ్లు,ఆత్మీయ భరోసా,రైతు భరోసా,నూతన రేషన్ కార్డుల జారీకి తొలి అడుగు పడింది.ప్రభుత్వం లాంఛనంగా మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయగా ఆదివారం మండలంలోని రాంసాగర్ గ్రామంలో లబ్ధిదారుల వివరాలు ప్రకటించింది.నూతన రేషన్ కార్డులకు 20,రేషన్ కార్డులో నూతనంగా పేర్లు చేర్చడానికి 36,ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 13,రైతు భరోసాకు 266,ఇందిరమ్మ ఇండ్లకు 55 మంది లబ్ధిదారులుగా గుర్తించి మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ స్వరూప మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో నిజమైన అర్హులను గుర్తించి పథకాలు అందేలా చూస్తామ న్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి చరణ్ దాస్,ఎమ్మార్వో రమేష్,ఏఓ జ్యోతి తదితరులున్నారు.

## వాసవి హైస్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**కొడిమ్యాల,జనవరి 26,(ప్రజాజ్యోతి):**

మండలం నాచుపల్లి వాసవి హైస్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు స్వాతంత్ర సమర యోధుల వేషధారణలో స్పెషల్ అట్రాక్షన్‌గా దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బొడ్ల సతీష్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు గా ఎన్నికైన మామిడాల శ్రీనివాస్



**జగిత్యాల జనవరి 26 ప్రజా జ్యోతి**

తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మామిడాల శ్రీనివాస్ ను అభినందించిన ప్రభుత్వ విప్ లక్ష్మన్ కుమార్ తర్వాత బుగ్గార మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మార్కండేయ జయంతి ఆహ్వాన పత్రిక వారి చేతులమీదుగా ఆవిష్కరించి వారికి ఆహ్వానం తెలుపడం జరిగింది ఈ కార్యక్రమం లో బండారి మహేష్, బుదారపు పరమేశ్, ఎలిగేటి మోహన్, బంక రాజ్ కుమార్, మామిడాల శ్రీకాంత్ కుమార్, కస్తూరి శరత్ కుమార్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పూసల సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మెట్ పల్లి ప్రతినిధి,జనవరి 26 ( ప్రజా జ్యోతి ):**

మెట్ పల్లి పూసల సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణను పూసల సంఘం అధ్యక్షుడు ఖమ్మం నాగరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి రాజ్యాంగబద్ధంగా పాలన సాగించుకునే రోజును గణతంత్ర దినోత్సవంగా ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఇదే ఆశయంతో అన్ని రంగాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో మరింత ఉత్తమ సేవలు అందించి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముద్ర కోలా వెంకటేష్, మద్ది వేణి లక్ష్మణ్, చెరుకూరి సురేష్, కోలా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– అంబరాానంటిన సంబరాలు**

**రాష్ట్ర ప్రజానికానికి 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**ధర్మపురి (జనవరి 26) ప్రజా జ్యోతి :**

76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజున ధర్మపురి లోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జాతీయ జెండను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని,ఎంతో మంది స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలితంగా భారత దేశానికి స్వాతంత్యం లభించిందని,దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేకూర్చే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించి అమలు చేయడం జరిగిందనీ ఇంత మంచి రోజున రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలను ప్రారంభించడం జరుగుతుందని,గత ప్రభుత్వ పాలకులు ఏ ఒక్క పేదవాడికి రేషన్ కార్డు గానీ ఇందిరమ్మ ఇళ్లను గానీ ఇచ్చిన దాఖలాలు లేవని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజానీకం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామనీ, ధర్మపురి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లను,అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందింపజేసే బాధ్యత స్వయంగా నేనే తీసుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.మార్కెట్ కమిటీ కార్యాలయం లో మార్కెట్ కమిటీ చేర్మెన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ జాతీయ పతకం ఆవిష్కరించారు.

తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ కృష్ణ చైతన్య, మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ, వివిధ కార్యాలయలలో కార్యాలయ అధికారులు, వివిధ పాఠశాల లలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జ్లు,చేర్మెన్ లు జాతీయ పతకం ఆవిష్కరించారు.

**మున్సిపల్ లో ...**

76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజున ధర్మపురి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ సంఘీ సత్తమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,కౌన్సిల్ మెంబర్స్,కోఆప్షన్ సభ్యులు,మున్సిపల్ స్టాప్ మేనేజర్ గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, స్టాఫ్ వార్డ్ ఆఫీసర్స్, మెప్మా స్టాఫ్,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యం లో...**

నంది కూడలి లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మధు మహాదేవ్ శర్మ జాతీయ పతాకావిష్కరించగా ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

**శ్రీ లక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర కళాశాలలో...**

కళాశాల ప్రిన్సిపాల్ డా గుంపుల ప్రభాకర్ జాతీయ పతాకావిష్కరణ చేసి వందన సమర్పణ గావించినారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు జి సురేష్,డా కె శశాంక్,డా మహదేవ్,డా జి రాజేష్,కె సతీష్,సిహెచ్ మహేందర్,ఉషాలక్ష్మీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**భారతీయ జనతా పార్టీ ...**

పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక గాంధీ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

**మున్సిపాలిటీ పరిధిలో...**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్ పతాకావిష్కరణ చేశారు.ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు గంగ పోసు,పాఠశాల ఉపాధ్యాయులు కాసర్ల నరసింహ మూర్తి,బొప్పు జ్యోతి,కాడే కవిత,డా గొల్లపల్లి గణేశ్,వంశీ కృష్ణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.మున్నూరు కాపు సంఘము ఆధ్వర్యంలో సంఘము అధ్యక్షులు చిపిరిశెట్టి రా జేష్ పతాకావిష్కరణ గావించగా సం ఘ కార్యవర్గ సభ్యులు, కుల బంధువులు పాల్గొన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని నంది చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డా వుప్పుల రామకిష్టయ్య 76వ ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టెంకాయ కొట్టి జండా ఆవిష్కరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, గ్రామప్రజలు, రాజకీయాపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం నూతన కమిటీ



**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 26, ప్రజా జ్యోతి:**

పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం భవనంలో నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం నూతన కార్యవర్గం, కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఆదివారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జువ్వాడి నరసింగరావు, జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరం, జెట్టి లింగం, ఆకుల లింగారెడ్డి, గడ్డం లింగారెడ్డి పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా వచ్చిన వారికి నూతన కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులుగా ముత్యాల రమేష్, పగడాల మహేష్ ,ఉపాధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శి వెల్లుల్ల సతీష్ , పసునూరి ఆనంద్, నడికుడ పెద్ద సాయన్న , నడికుడ నడిపి సాయిన్న , కోశాధికారిగా చిట్యాల సత్యనారాయణ, ఆనంద్, సహాయ కార్యదర్శిగా సమ్మెట గంగాధర్, తంగళ్ళపల్లి ఆనంద్ సహాయ కోశాధికారి పసునూరి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా చింతకుంట రాజా గంగారం, కొదురుపాక నడిపోల్ల నడిపి ముత్తయ్య , మద్దూరి బాలగంగాధర్, కథలపురం భూమయ్య , తంగళ్ళపల్లి రాజేశ్వర్, నవీన్, అంజయ్య , రాసమల్ల శ్రీహరి, చింతకుంట రవి, వేణు, నవీన్, రాచకొండ లక్ష్మణ్, ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సంఘం బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమం హాజరైన ముఖ్య అథులు జువాడి నర్సింగరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సేవ సహకార సంఘం అభివృద్ధి కోసం నావంతు కృషి చేస్తానని త్వరలోనే సంఘం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తానని స్థానిక సంస్థల ఎన్నికలలో మీ కులానికి తగు ప్రదాన్యత ఇస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు, మాజీ కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల,జనవరి 26,(ప్రజాజ్యోతి):**

మండలంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అంగడి బజార్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య జనగణమన జాతీయ గీతాళాపన ఏడు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి,రిటైర్డ్ ఆర్మీ పోలీస్ నాతే ప్రదీప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# షాదిఖాన అభివృద్ధి పనుల ప్రారంభం

**ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్ దాన్**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**




*కోరుట్ల ,జనవరి 26 ప్రజాజ్యోతి*

కోరుట్ల పట్టణ ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో గల షాదీ ఖానా అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 38 లక్షల రూపాయలు మంజూరయ్యాయి ఇట్టి అభివృద్ధి పనులను తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్ దాన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లతో కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రజల్లో లేనిపోని అపోహాలు సృష్టిస్తున్నాయన్నారు కావున ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మకూడదన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని అన్నారు ఈ సమావేశంలో తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్ దాన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఉపాధ్యక్షులు నయీమ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల అభివృద్ధికి పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటే

**విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

*కోరుట్ల జనవరి 26 ప్రజాజ్యోతి*



పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర పునర్నిర్మాణం కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం లాంచనంగా ఎన్నికల హామీలైనటువంటి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ప్రారంభించిన సందర్భంగా ఈరోజు కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన అన్ని హామీలను నెరవేరుస్తుందని అన్నారు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామటిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన మాజీ సర్పంచ్ ఎందుకు పరామర్శించాడో అనంతరం పత్రిక విలేకరులతో స్పృహ లేకుండా ఎందుకు మాట్లాడాడోఅయనకె తెలియాలి అని అన్నారు గత రెండు రోజుల క్రితం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రామసభలో ఆ మాజీ సర్పంచ్ తాను ఐదు సంవత్సరాల క్రితం చేసిన పనులకు బిల్లులు రాలేవని అధికారుల ముందు కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు దానికి ఎమ్మెల్యే వెళ్లి పరామర్శిస్తూ ఆయన పిల్లల స్కూలు ఫీజులు కట్టడానికి డబ్బులు లేవని తినడానికి తిండి లేదని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు ఆ మాజీ సర్పంచ్ సర్పంచ్ కాకముందు అతని ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయి ప్రస్తుతం ఎలా ఉన్నాడు గ్రామంలోని ప్రజలందరికీ తెలుసునని అన్నారు కానీ తన కార్యకర్త అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏం చేశాడో తెలుసుకోలేని స్థితిలో సంజయ్ ఉన్నాడని ఈ మాత్రం స్పృహ లేకుండా తన కార్యకర్తలు ఏ విధంగా ఉన్నారు కూడా తెలుసుకోలేని విధంగా కల్వకుంట్ల కుటుంబం ఉండి కేవలం ఆస్తుల సంపాదన పైనే దృష్టి పెట్టారని అన్నారు ఇలాంటి ఎమ్మెల్యే ప్రజలకు ఏ విధమైన సేవ చేస్తాడని ప్రశ్నించారు కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పరిపాలించి ఏ ఒక్క రేషన్ కార్డు కూడా ప్రజలకు ఇవ్వలేదని ఈరోజు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక సంవత్సరంలోనే ఇచ్చిన అన్ని హామీలు అమలుకు పూనుకోవడం చూసి టిఆర్ఎస్ నాయకులు బెంబేలెత్తుతున్నారని తమకు భవిష్యత్తుఉండదని పుట్టగతులు ఉండవని ఆందోళన చెందుతున్నారని అన్నారు ఈరోజు మెట్టుపల్లి మండలంలోని విట్టంపేట గ్రామం లో ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవంలో భాగంగా రేషన్ కార్డులు అందజేశామని ఆ కార్యక్రమంలో రేషన్ కార్డు తీసుకున్న వ్యక్తి మాట్లాడుతూ తన కూతురుకు గతంలో అనారోగ్యానికి గురైతే 15 లక్షల రూపాయలు పెట్టుకొని వైద్యం చేయించాలని కేవలం రేషన్ కార్డు లేదు అనే సాకుతో తన కూతురుకు ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందకుండా చేసింది అప్పటి ప్రభుత్వమని ఈరోజు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రేషన్ కార్డులు అందించడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశాడని ఇది మర్చిపోలేని సంఘటనని జువ్వాడి కృష్ణారావు అన్నారు కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెనువెంటనే రేషన్ కార్డులు అందజేసి ఉంటే ఆ బీద కుటుంబ 15 లక్షల రూపాయలు ఆర్థిక ద్వారాన్ని మోసే పరిస్థితి ఉండేది కాదని అన్నారు రేషన్ కార్డుతో పాటు బియ్యం ఇవ్వడమే కాదు ఆరోగ్యశ్రీ కింద చేసే వైద్యాన్ని ఐదు లక్షల నుండి 10 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచడం పట్ల ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని జువ్వాడి కృష్ణారావు అన్నారు భూమిలేని ఉపాధి హామీ కూలీలందరికీ కూడా సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేసే కార్యక్రమంలో భాగంగా ఈరోజు విట్టంపేటలో ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజయ్ కేవలం హైదరాబాదులో ఉంటూ పత్రికల స్టేట్మెంట్ల ద్వారా మాత్రమే ప్రజల్లో కనబడుతున్నాడని అలా కాకుండా ప్రజాక్షేత్రంలోకి వెళ్లి చూస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కనబడతాయని అన్నారు ఎన్నికల హామీ ఇచ్చిన మేరకు ప్రతి పేదవారికి 2008లో కరెంటు ఉచితంగాను 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం కూడా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు ఈ కార్యక్రమంలో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాళ్ల సత్యనారాయణ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజు సదానంద చారి మల్లాపూర్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఏలేటి జలపతి రెడ్డిసురేష్ తదితరులు పాల్గొన్నారు

# కండ్లపెల్లి గ్రామం ప్రజా పాలన ప్రత్యేక గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కూమార్

*జగిత్యాల రూరల్, జనవరి 26, (ప్రజాజ్యోతి)*



జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రత్యేక గ్రామ సభ లో రిపబ్లిక్ డే రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అర్హులకు మంజూరు పత్రాల పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మధుసూదన్,మండల ప్రత్యేక అధికారి డా నరేష్,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపిడిఓ రమాదేవి,ఎం పి ఓ రవి బాబు,మాజీ సర్పంచ్ లు రజిత శేఖర్ ,బొడ్డు దామోదర్, రాధాకిషన్,నాయకులు రవి,సుధాకర్ రావు, నక్క హరీష్,అధికారులు,ప్రజలు,పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



*కోరుట్ల జనవరి 26 ప్రజాజ్యోతి*

ఆదివారం కోరుట్ల పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఐజెయూ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజెయూ) కోరుట్ల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల ప్రెస్ క్లబ్ ఎన్నికలను ఐజేయు సీనియర్ నాయకులు రంగారావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బట్టు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా చలిగంటి వినోద్ కుమార్, కోశాధికారిగా అల్లే రాము, ఉపాధ్యక్షులుగా సకినవీటి సత్యరావు, నీలి అనీల్, ఎండి ముబీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ లు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అన్నం అనిల్, కొంతం రాజు, దారిశెట్టి రాజేష్, ఇందూరి సత్యం, ఇందూరి తిరుమల వాసు, గిన్నెల అశోక్, ఐజేయు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఐజెయూ ఆధ్వర్యంలో 76,వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




*కోరుట్ల జనవరి 26 ప్రజాజ్యోతి*

కోరుట్ల పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద కోరుట్ల ప్రెస్ క్లబ్ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అనుబంధం సంగం) ఆధ్వర్యంలో 76,వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఎగరవేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, వారిని నర్సింగారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు సీనియర్ నాయకులు బీరెల్లి వెంకట రంగారావు, బట్టు హరికృష్ణ, సకినవీటి సత్యారావు, నీలి అనిల్, ముబీన్,ఐజేయు జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన జువ్వాడి నర్సింగరావు

*కోరుట్ల జనవరి 26 ప్రజాజ్యోతి*



గణతంత్ర దినోత్సవ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని భారతీయ సంఘం, శ్రీ రామేశ్వరాలయ దేవాలయ కమిటీ కాల్వగడ్డ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సంఘం అధ్యక్షులు పిట్ట పరంధాం, ఉపాధ్యక్షులు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబెరి ఆనంద్, కోశాధికారి నడిమట్ల రాజేశం, సాంస్కృతిక కార్యదర్శి పిట్ట మధు, వాసం అజయ్, సలహాదారులు ఏడేల్లి ఈశ్వర్, నడిమట్ల రాజు, పిట్ట వెంకటేశం, మామిడాల మహాదేవ్, ఎంబేరి అమరనాథ్, పిట్ట దినేష్, కార్యనిర్వాహక సభ్యులు ఎంబేరి రవీందర్, పిల్లమారి గంగాధర్, మంచాల అన్వేష్, వేణు, శ్రీకాంత్, సంకు మనోహర్, ఆకాష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఆకట్టుకున్న డాగ్స్ స్క్వాడ్ ప్రదర్శన



*జగిత్యాల ,జనవరి26, (ప్రజా జ్యోతి)*

గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పని తీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫ్రింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్ , మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది.

## నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన రా రైస్ మిల్ అధ్యక్షునికి సన్మానం



*జగిత్యాల ,జనవరి26, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల జిల్లా రా రైస్ మిల్ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీ మైలారపు రాంబాబు ని సన్మానం చేసిన రైస్ మిల్ యజమానులు ఇట్టి కార్యక్రమంలో రా రైస్ మిల్ సభ్యులు మానుక సంతోష్, యాంసాని సంతోష్, బోనగిరి వెంకటేశం, అనంతుల చంద్ర తేజ,కోటగిరి వేంకట రమణ, రాజేందర్, మైలారపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిచే జెండా ఆవిష్కరణ





*జగిత్యాల టౌన్, జనవరి 26, (ప్రజా జ్యోతి)*

జగిత్యాల పట్టణంలో శివ వీధి కాలనిలో 76 వ ఘనతంత్ర దినోసత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారి చే జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూదేశం మనదే తేజం మనదే..ఎగురుతున్న జెండా మనదే..నీతి మనదే జాతి మనదే..ప్రజల అండదండా మనదే..అందాల బంధం ఉంది ఈ నేలలో..ఆత్మీయరాగం ఉంది ఈ గాలిలో..ఏ కులమైనా ఏ మతమైనా..భరతమాతకు ఒకటేలేరా..ఎన్ని బేధాలున్నా మాకెన్ని తేడాలున్నా అందరం ఒకటేదేశమంటే ఏకమవుతాం అని అంటూ అంతా కలసి ఈవేళా సంబరాలు జరుపుకున్నారు.

# మున్నూరు కాపు క్యాలెండర్ ఆవిష్కరణ

### తొలి జిల్లా పరిషత్ చైర్మన్ దావా వసంత సురేష్

*జగిత్యాల రూరల్, జనవరి 26, (ప్రజాజ్యోతి)*



జగిత్యాల మండలం తిప్పనపట గ్రామ శివారులోని జగిత్యాల జిల్లా మున్నూరు కాపు కళ్యాణ మండపంలో మున్నూరు కాపు కుల బాంధవులతో కలిసి గణతంత్ర వేడుకల్లో పాల్గొని,మున్నూరు కాపు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ సంతా సురేష్ .అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్గ ఉన్నప్పుడు రు. 50 లక్షల నిధులు కేటాయించగా వాటి నిర్మాణ పనులు పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళ్యాణ మండపం అధ్యక్షులు బండారి రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జున్ మున్నూరు కాపు వర్తక వ్యాపార సంఘం అధ్యక్షులు దీటి అంజయ్య పటేల్ ప్రధాన కార్యదర్శి జంగిలి రవి కుమార్ సలహాదారులు గోవిందుల రాజన్న, రంగు గోపాల్, పడాల తిరుపతి, అడప గంగన్న సిరిపురం రాజేశం ,మాసం రమేష్ జంగిలి మల్లికార్జున్ చుక్క నవీన్ భారతపు లింగారెడ్డి ములాసపు రాజన్న,చిట్ల అంజన్న ,పిట్ట ధర్మరాజు ,కొక్కు గంగాధర్, వంగల రమేష్ ,కొలగాని మధుసూదన్, చీటీ లక్ష్మీనారాయణ , చిత్తారి లింగారెడ్డి, ఏనుగుల రాజేందర్ సిద్ధం రాజశేఖర్ రాచమల్ల రాజేందర్, జున్ను సంతోష్, రామిడి మల్లయ్య పుప్పాల గంగాధర్, తిరుపురం సాయికృష్ణ ,తిరందాస్ రాజేందర్ చిట్ల రవి, కొలగాని అరుణ్ కుమార్, తూమ్ గంగాధర్ వొడ్నాల రాజేందర్, గాదె అశోక్ ,ఎర్ర నరేష్ వరద మల్లేశం ,ఎర్రం చంద్ కుమార్ పిట్ట రాజన్న ,చిట్ల శ్రీనివాస్ వొడ్నాల మహేష్, కొమ్మునేని మల్లేశం, తాటి కాయల భాస్కర్ ,కొక్కు రవి జంగిలి మల్లేష్ ,బలిజపెల్లి భూమయ్య, రౌతు రాజిరెడ్డి ,కొత్త నరేష్ ,తిరుపురం రామచందర్ తీగల సూర్య ప్రసాద్, గంగం సుభాష్ ,రాచకొండ నాగరాజు, గుగ్గిళ్ళ వెంకటి, కొలగాని వెంకన్న, దండె భూమేష్,పోలు కిషన్, సిద్ధం మురళి, సిరిపురం శ్రీకాంత్, పుప్పాల రెడ్డి రాచకొండ నాగరాజు సైడ్ల శ్రీనివాస్, నీలి ప్రతాప్ ,కొల్లూరి హరీష్ ,వోడ్నాల రవీందర్ ,కొక్కు ఉదయ్ కుమార్ ,సర్వ దేవేందర్ పిట్ట రాజు, కొక్కు ధరి, భారతపు గంగాధర్ ,నవ్వ మల్లయ్య ,దొన కంటి కిరణ్ కుమార్ ,కందుకూరి శ్రీనివాస్, బూసి రాజేష్ ,చిట్ల జగన్ నలవాల సాయికుమార్, చక్రాల కృష్ణ , మాసం రమేష్ వెలుగొండ రమేష్ ,యం రాజేష్ ,ఎల్ నాగరాజు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాలు

### ఉత్తమ పోలీసు సేవలకు ప్రశంషా

### ఎంపికైన జగిత్యాల, డి.ఎస్.పి, ఆర్ ఎం ఓ, రూరల్ సీఐ, గొల్లపెల్లి ఎస్సైలు

*జగిత్యాల బ్యూరో జనవరి 26 ప్రజా జ్యోతి:*





జగిత్యాల జిల్లాలో ఉత్తమ సేవలంధించిన అధికారులు, ఉద్యోగులకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రశంషా పత్రాలు అందించారు.పోలీస్ విభాగంలో జగిత్యాల డి.ఎస్.పి రఘు చందన్, జగిత్యాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆర్ఎంవో టీ విజయ్ కుమార్ రెడ్డి, డి సి ఎస్ ఓ జితేందర్ రెడ్డి,రూరల్ సీఐ కృష్ణా రెడ్డి, గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్, జగిత్యాల సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో(డీఎస్పీ) విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాములు, జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్య విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్ఎంఓ విజయ్ కుమార్ రెడ్డి, డీ ఆర్ డీ ఏ శాఖలో పని చేస్తున్న శ్రావణ్ కుమార్,డిపిఆర్ఓ కార్యాలయంలో పనిచేస్తున్న కనుకయ్య కొండయ్య తో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు,ఉద్యోగులు తదితరులు కలెక్టర్ ప్రశంషా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ సేవలంధించి ప్రశంషా పత్రాలు అందుకున్న అధికారుల కు అల్లూరు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్లు లత, గౌతమ్ రెడ్డి,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో అనే కావినీతి

### విచారణ జరుగుతుండగా హైకోర్టుకు వెళ్లడం ఎందుకు

### ఇది ఎపిసోడ్ ఒకటి మాత్రమే

### ఇంకా ఐదు ఎపిసోడ్లు ఉన్నాయి

### త్వరలో వాటి వివరాలు బయట పెడతా

### ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్

*జగిత్యాల జనవరి 26 ప్రజా జ్యోతి:*

గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అవినీతి జరిగిందని, సొసైటి లెక్కల సమాచారం తెలుపకుండానే హైకోర్టును ఎందుకు ఆశ్రయించాలో తెలపాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల అతిథి గృహంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూటిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో వ్యర్చాల జిల్లాలోని సహకార సంఘాలలో ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా డబ్బులు వాడుకున్నారని అంతే కాకుండా డబ్బులను ఎక్కడ ఖర్చు పెట్టారు ప్రభుత్వం నిబంధనల మేరకు ఏం డి రికార్డులు నమోదు చేయలేదని పేర్కొన్నారు★అప్పుడు ఒక మంత్రి హోదాలో ఉండి రొల్లవాగు ప్రాజెక్ట్ కి ఫారెస్ట్ క్లియరెన్స్ ఎందుకు తీసుకురాలేకపోయారు ఎందుకని పేర్కొన్నారురాష్ట్ర ప్రజానీకానికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం,ధర్మపురి నియోజకవర్గంలో ధర్మపురి మండలం కమలపూర్,వెల్గటూర్ మండలం చేగ్యం,ఎండపెల్లి మండలం రాజరంపల్లి,గొల్లపల్లి మండలం అబ్బాపూర్, పెగడపెల్లి మండలం ల్యాగల మర్రి గ్రామాల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభం చేయడం జరుగుతుంది.ఈ సంధర్భంగా ధర్మపురి నియోజకవర్గ ప్రజల పక్షణ సిఎం రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.సహకార సొసైటిల నుండి రైతుల వారి అవసరానికి లోన్లు తీసుకొని వాటిని సాగుకు మరియు ఇతరత్రా అవసరాలకు వినియోగించడం జరుగుతుంది.★గత 10 సంవత్సరాల్లో నియోజకవర్గంలోనీ ధర్మపురి,పెగడపెల్లి,గొల్లపెల్లి సొసైటీలను బిఆర్ఎస్ పాలకులు,పార్టీ సొసైటి చైర్మన్లు మొత్తం నిర్వీర్యం చేయడం జరిగిందని పేర్కొన్నారు ★ సొసైటిలలో గత 10 సంవత్సరాల్లో రైతుల డబ్బు ఎంత,ఎంత డ్రా చేశారు,ఎందుకు డ్రా చేశారు వాటి లెక్కలు ఏమిటి అని విచారణ జరపాలని 2.09.2024 నాడు సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీ నీ కలిసి రిప్రసంటేషన్ ఇవ్వడం జరిగింద నీ పేర్కొన్నారు★దాని పైన హైదరాబాద్ నుండి విచారణ కమిటీ వచ్చి 10.09.2024 నుండి 23.09.2024 వరకు సొసైటిలపై విచారణ జరిపి నివేదికను తయారు చేయడం జరిగిందనీ★అట్టి నివేదికను 25.09.2024 ప్రిన్సిపల్ సెక్రటరీ కి అందించాల్సి ఉండగా 24.09.2024 తేదిన బి.ఆర్.ఎస్ పార్టీ సొసైటి వారు మాపైన అన్యాయంగా విచారణ జరిపారు అంటూ హైకోర్టును ఆశ్రయించడం సరికాదని పేర్కొన్నారుఒక శాసన సభ్యుడిగా ప్రజా ప్రతినిధిగా రైతుల డబ్బులు ఎంత వచ్చాయి,ఎందుకు డ్రా చేశారు,ఎంత డ్రా చేశారు అని మాత్రమే అడగటం జరిగింది.దీని పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాపై కక్ష సాధింపు చర్యలు అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు.గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు సొసైటి లెక్కల సమాచారం అడిగితే హై కోర్టును ఎందుకు ఆశ్రయించారో సమాధానం చెప్పాలి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గొల్లపల్లి మండల అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, చైర్మన్ భీమ సంతోష్నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

